నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com





కర్నూలు | నంద్యాల

బుధవారం | 27 నవంబరు 2024 పేజీలు 8


### గోదాగోకులంలో

## రామానుజ జీయర్‌స్వామి

**కర్నూలు కల్చులర్, మేజర్‌న్యూస్:** నగర శివారు లోని శ్రీ గోదాగోకులాన్ని శ్రీశ్రీశ్రీ త్రిదండి యదుగిరి యతిరాజ నారాయణ రామానుజ జీయర్ స్వామి మంగళవారం సందర్శించారు. నారాయణ రామానుజ జీయర్‌స్వామి కాశ్మీర్, అయోధ్య, పూరి జగన్నాథ్, కన్యాకుమారి, ద్వారాక రామానుజాచార్యుల వారి విగ్రహ ప్రతిష్ట చేశారు. గోదాగోకులంలోని స్వామి వారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు ప్రముఖులు, పట్టణ ప్రజలు, ధార్మిక సంఘాల నాయకులు ఆయనను కలిసి ఆశీస్సులు పొందారు.



ఆశీస్సులు అందిస్తున్న శ్రీశ్రీశ్రీ త్రిదండి యదుగిరి యతిరాజ నారాయణ రామానుజ జీయర్‌స్వామి

# కర్నూలులో కృష్ణాబోర్డు

- ఐఏబి సమావేశంలో ప్రజా ప్రతినిధుల తీర్మానం
- దిగువ కాలువ ఆయకట్టుకు డిసెంబర్ 10 నుండి మార్చి ఆఖరు వరకు సాగునీరు
- 1.50 లక్షల ఎకరాలకు గాను 45 వేల ఎకరాలకే

నీళ్లిస్తామన్న ఐఏబి

- హెచ్ఎన్ఎస్ఎస్ విస్తరణతో అదనంగా లభించే నీటిలో జిల్లాకు 10 టిఎంసిలు ఇవ్వండి
- జీడీపీ కింద ఈ నెల 30 నుండి 15 వేల ఎకరాలకు సాగునీరు

- మార్చి నాటికి 68 చెరువులను నింపాలి
- వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశాలు
- సమావేశంలో పాల్గొన్న మంత్రి టి.జి.భరత్

**కర్నూలు ,మేజర్‌న్యూస్ బ్యూరో :**

కృష్ణానదీ మేనేజ్‌మెంట్ బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలని కర్నూలు జిల్లా నీటిపారుదల సలహా మండలి ఏకగ్రీవంగా తీర్మానిం చింది. మంత్రి టి.జి.భరత్ అధ్యక్షతన మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఐఏబి సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యేలు గౌరు చరిత, డాక్టర్ పార్ధసారధి, విరూపాక్షి, ఎమ్మెల్సీ మధుసూధన్, జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా పాల్గొన్నారు. రెండు తెలు గురాష్ట్రాలకు కృష్ణానదీ జలాల పంపిణీ ఈ జిల్లా నుండే ప్రారంభ మవుతున్నందున నదీ యాజమాన్య బోర్డును ఇక్కడే ఏర్పాటు చేయడం న్యాయమని, దీనిపై ఐఏబి సమావేశం తీర్మానం చేయాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత చేసిన ప్రతిపాదనను సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. వైకాపా ప్రభుత్వం కృష్ణానదీ యాజ మాన్య బోర్డును విశాఖలో ఏర్పాటు చేయాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. అంతకు ముందు తెదేపా ప్రభుత్వం విజయవాడలో ఈ బోర్డును ఏర్పాటు చేయబోతున్నట్లు సంకేతాలు అందినా అది ఆచర ణలోకి రాలేదు. ఎన్‌డిఏ ప్రభుత్వం మిగతా 2లో




ఐఏబి సమావేశంలో పాల్గొన్న మంత్రి టిజి.భరత్,కలెక్టర్ పి.రంజిత్ బాష,ఎమ్మెల్యేలు పార్థసారధి,గౌరు చరితా,విరుపాక్షి

### ప్రజాస్వామ్య పరిరక్షణకు

## భారత రాజ్యాంగం కీలకపాత్ర

- మంత్రి ఫరూక్, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల కల్చురల్, మేజర్‌న్యూస్ :** రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని నిర్మించిన తరువాత ప్రజల హక్కులు, విధులు ఏమిటి ప్రతి ఒక్కరికి తెలియజేసే విధంగామనలను మంచి మార్గంలో నడిపించే విధంగా రాజ్యాంగాన్ని మిగతా 2లో

### రాజ్యాంగం ద్వారానే

## అన్ని వర్గాలకు సమన్యాయం

- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్



బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి టీజీ.భరత్

**కర్నూలు, మేజర్ న్యూస్ :** రాజ్యాంగం ద్వారానే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్ పేర్కొన్నారు. మంగళవారంభారతరాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్,జిల్లా కలెక్టర్ మిగతా 6లో

### మాదకద్రవ్యాల నియంత్రణకు

## పటిష్టమైన చర్యలు

- ఆదేశించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష,జిల్లా ఎస్పీ బిందు మాధవ్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** మాదకద్రవ్యాల నియంత్రణకు వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించి జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. మిగతా 2లో



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష, జిల్లా ఎస్పీ బిందుమాధవ్

సూర్య



# కర్నూలులో కృష్ణాబోర్డు

(మొదటి పేజి తరువాయి)

వచ్చాక దీనిపై ఒక నిర్ణయం తీసుకుంటారని భావించారు. అయితే ఇంత వరకు బోర్డు ఎక్కడ ఏర్పాటు చేయబోతున్నారన్నది స్పష్టం కాలేదు. చాలా కాలంగా ఈ బోర్డును కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేయడమే న్యాయమని నీటి పారుదలరంగ నిపుణులు కూడా చెబుతున్నారు. రాష్ట్రంలోని ఎన్డిఏ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

**దిగువ కాలువ కింద డిసెంబర్ 10 నుండి సాగునీరు :** తుంగభద్ర దిగువ కాలువ కింద కర్నూలు జిల్లాలో రబీ సాగుకు డిసెంబర్ 10వ తేదీ నుండి మార్చి ఆఖరు వరకు 45వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని ఐఏబి సమావేశం తీర్మానించింది. వాస్తవంగా తుంగభద్ర దిగువ కాలువ కింద కర్నూలు జిల్లాలో 1,51,134 ఎకరాల ఆయకట్టు ఉండగా కేవలం 45వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు ఇస్తామనడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఈ ఏడాది వరుణుడి కరుణతో తుంగభద్ర డ్యాం నిండు కుండలా ఉంది. తుంగభద్ర డ్యాం వద్ద 18వ నెంబర్ గేటు కొట్టుకుపోయినా స్టాప్‌లాక్ గేట్లను అమర్చడం ద్వారా నీటి నిల్వలు తగ్గకుండా చూసిన వైనం అందరికీ గుర్తుండే ఉంటుంది. భారీ వర్షాలు, సమృద్ధిగా నీటి నిల్వలున్నా ఆయకట్టులో 30శాతం ఆయకట్టుకే సాగునీరు ఇస్తామంటూ ఐఏబి చేసిన తీర్మానం రైతులకు షాక్ లాంటిదే. ఇదిలా ఉండగా, ఇరిగేషన్ అధికారులు తుంగభద్ర దిగువ కాలువ కింద గతంలో ఉన్నంత ఆయకట్టు లేదని, అంతా రియల్‌ఎస్టేట్‌గా మారిపోయిందని, ఆ కారణంగానే ఆయకట్టు తగ్గిపోయిందని వింత వాదనలు చేస్తున్నారు.

**జీడీపీ కింద ఈ నెల 30 నుండి సాగునీరు :** గాజులదిన్నె ప్రాజెక్టు కింద నవంబర్ 30వ తేదీ నుండి సాగునీటిని విడుదల చేయాలని ఐఏబి సమావేశం తీర్మానించింది. ఈ ప్రాజెక్టు కింద రబీలో 15వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని కూడా తీర్మానించారు. ఈ ప్రాజెక్టు కింద 25,458 ఎకరాల ఆయకట్టు ఉండగా, 10వేల ఎకరాలకు రబీలో నీరివ్వలేమని అధికారులు చేతులెత్తేశారు. జీడీపీ సామర్థ్యాన్ని పెంచిన తర్వాత కూడా ఇలాంటి నిర్ణయం తీసుకోవడం జీడీపీ ఆయకట్టు రైతాంగానికి శాపమనడంలో ఎలాంటి సందేహం లేదు.

**హంద్రీనీవా నుండి కర్నూలు జిల్లా 10 టిఎంసిలు అదనంగా ఇవ్వాలి :** హెచ్ఎన్ఎస్ఎస్ విస్తరణ కారణంగా అదనంగా లభించబోయే నీటిలో 10 టిఎంసిలు కర్నూలు జిల్లాకు ఇవ్వాలని తీర్మానం చేయాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత చేసిన ప్రతిపాదనను ఐఏబి సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. వచ్చే ఏడాది మార్చి నాటికి 68 చెరువులను నింపే కార్యక్రమం పూర్తి చేయాలని ఐఏబిలో తీర్మానించారు. కెసి కెనాల్ కింద సింహభాగం ఆయకట్టు నంద్యాల జిల్లాలో ఉన్న కారణంగా ఆ కాలువకు నీటి విడుదల విషయం ఆ జిల్లా ఐఏబి సమావేశంలో నిర్ణయిస్తారని కర్నూలు జిల్లా ఐఏబి సమావేశం తీర్మానించింది.



**వేసవిలో త్రాగునీటి ఎద్దడి రాకుండా చూడండి : మంత్రి టి.జి.భరత్ :** రానున్న వేసవిలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు మంత్రి టి.జి.భరత్ అధికారులను ఆదేశించారు. వర్షాలు బాగా కురిసినందున మంచినీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. తాగునీటి సమస్యకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. గ్రామాల్లో వాటర్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం, సిపిడబ్ల్యూఎస్ పథకం కింద ఫిల్టర్ బెడ్స్, ఓ అండ్ ఎం సమస్యలుంటే తెలియజేయాలని ఆయన అన్నారు. ఈ సమస్యలను గుర్తించి ప్రభుత్వానికి నివేదికలు పంపించామని అధికారులు ఆయనకు తెలియజేశారు. గురురాఘవేంద్ర ప్రాజెక్టు ఎత్తిపోతల పథకాలకు సంబంధించి చోరీ కేసులపై మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. 2.6 కోట్ల రూపాయల విలువ చేసే ఆయిల్, కాపర్ చోరీ అయ్యాయని, మోటార్లు రన్నింగ్ కండిషన్‌లో తీసుకుని వచ్చేందుకు తగిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామని ఇరిగేషన్ అధికారులు మంత్రికి వివరించారు.



**గ్రామాలకు వెళ్లి నీటి ఎద్దడి గురించి తెలుసుకోండి : కలెక్టర్ రంజిత్‌బాష :** అధికార యంత్రాంగం గ్రామ గ్రామానికి వెళ్లి మంచినీటి ఎద్దడి సమస్యలను గుర్తించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రంజిత్‌బాషా ఆదేశించారు. సబ్ కలెక్టర్లు, ఆర్డీఓలు కూడా ఈ అంశంపై సమీక్షించాలని ఆయన ఆదేశించారు. చిన్న చిన్న సమస్యలుంటే వెంటనే జడ్పీ, మండల పరిషత్ నిధుల నుండి మరమ్మత్తులు చేయించాలని ఆయన చెప్పారు. పెద్ద సమస్యలుంటే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతపాదనలు పంపించాలని ఆయన ఆదేశించారు. తాగునీటి సమస్య తలెత్తకుండా చూసేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించాలని ఆయన ఆదేశించారు. హంద్రీనీవా నుండి 68 చెరువులు నింపడం మార్చి ఆఖరుకు పూర్తి కావాలని ఆయన చెప్పారు.



**హెచ్ ఎన్ఎస్ఎస్ నుండి 10 టిఎంసిలు ఇవ్వండి : గౌరు చరిత :** హెచ్ఎన్ఎస్ఎస్ విస్తరణ కారణంగా అదనపు జలాల మళ్లింపు సాధ్యమవుతున్నందున అందులో నుండి కర్నూలు జిల్లా అదనంగా 10 టిఎంసిల నీటిని ఇవ్వాలని ఐఏబి తీర్మానం చేయాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి చేసిన ప్రతిపాదనను సమావే శం ఏకగ్రీవంగా తీర్మానించింది. హెచ్ఎన్ఎస్ఎస్‌కాలువ వెడల్పుకు మంత్రి వర్గం తీర్మానం చేసిన కారణంగా 40 టిఎంసిలకు అదనంగా మరో 23 టిఎంసిల జలాలు అందుబాటులోకి వస్తా యని ఆమె వివరించారు. ఇందులో నుండి కర్నూలు జిల్లాకు 10 టిఎంసిలు కేటాయిస్తేసాగు, తాగునీటి అవసరాలతో పాటు ఓర్వకల్లులో నిర్మించే మెగా ఇండస్ట్రియల్ హమ్‌కు నీరివ్వవచ్చని ఆమె చెప్పారు. అదే విధంగా కృష్ణా నదీ యాజమాన్య బోర్డును కూడా కర్నూలులో ఏర్పాటు చేయాలని తీర్మానం చేయాలన్న ఆమె ప్రతిపాదనను ఐఏబి సమావేశం అంగీకరించి ఏకగ్రీవంగా తీర్మానించింది.



**ఆదోని పట్టణానికి తాగునీటి సమస్య రాకుండా చూడండి : పార్థసారధి :** రాబోయే వేసవిలో ఆదోని పట్టణానికి తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి కోరారు. గ్రామపంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేస్తున్నా ఆ మొత్తాలను పాతబిల్లులకు సర్దుబాటు చేస్తున్నారని, ఇది జరగకుండా చూడాలని ఆయన కోరారు. ఈ నిధులతో వచ్చే వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఎల్ఎల్‌సి నుండి తాగు, సాగు నీటి గురించి ఆయన ప్రశ్నలకు అధికారులు సమాధానమిస్తూ ఖరీఫ్‌లో 2వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చామని, రబీలో 3,600 ఎకరాలకు ప్రతిపాదించామని వివరించారు. ఎల్ఎల్‌సి నుండి ఆదోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నింపేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు వివరించారు.



**ఎల్ఎల్‌సి కింద ఏప్రిల్ 15వరకు సాగునీరు ఇవ్వండి : ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి :** ఎల్ఎల్‌సి కింద మార్చి ఆఖరు వరకు కాకుండా ఏప్రిల్ 15వ తేదీ వరకు సాగునీరు ఇవ్వాలని ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి కోరారు. దేవనకొండ మండలంలో చెరువులకు మరమ్మత్తులు చేయించాలని, ఆలూరుకు చెరువును ఎస్ఎస్ ట్యాంకుగా మార్చి నీరు నింపాలని, గజ్జేహళ్లి, బాపురం, చింతకుంట చెరువుల నీటి నిల్వ సామర్థ్యం పెంచాలని ఆయన కోరారు. ఆస్పరి మండలంలో అన్ని గ్రామాల్లో మంచినీటి సమస్య ఉందని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

సమావేశంలో ఆదోని సబ్‌కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జలవనరులశాఖ ఎస్ఇ బాలచంద్రారెడ్డి, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఇ రామగోపాల్, కెసి కాలువ ఈఈ ప్రతాప్, తుంగభద్ర దిగువ కాలువ ఈఈ శైలేశ్వర్, ఆర్‌డిఎస్ ఈఈ భాస్కరరెడ్డి, చిన్ననీటి పారుదల ఈఈ శ్రీనివాసులు, 68 చెరువు డిఇ రామకృష్ణ, ఆర్డీఓలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు భారత రాజ్యాంగం కీలకపాత్ర

(మొదటి పేజి తరువాయి)

నిర్మించారన్నారు. భారత రాజ్యాంగంలో అందరూ కలిసి స్నేహితులు గా, అన్నదమ్ముళ్ల వలె మెలగాలని రాజ్యాం గం ప్రధాన లక్ష్యమని కులమతాలు లేకుండా వర్ణ, వర్గ విభేదాలు లేకుండా అందరూ కలిసి భారత దేశ స్వాతం త్ర్య ఫలాలు ఆదుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నంద్యాల మండల అధ్యక్షులు మునగాల విశ్వనాథరెడ్డి, పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్, బ్యాంకు తిమ్మ య్య, రామచంద్రుడు, సురేంద్రరెడ్డి, స్వామినాయక్, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్

**కలెక్టర్ కార్యాలయంలో:** 1949 నవంబర్ 26 నుంచి భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ అన్నారు. మంగళవారం కలెక్ట రేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో 75 వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జేసీ మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రజల హక్కుల రక్షణ, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడడంలో భారత రాజ్యాంగం కీలకపాత్ర పోషిస్తుందని రాజ్యాంగంలోని మార్గదర్శకాల మేరకే పనులు చేయాల్సి ఉంటుందన్నారు. రాజ్యాంగ బద్ధంగానే అసెంబ్లీ, పార్లమెం ట్‌లో నూతన విధానాలను ప్రవేశపెట్టి ఆ మేరకు అమలు చేయడం జరుగుతుంద న్నారు. జిల్లా రెవెన్యూ నాయక్ రామునాయక్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. అనంతరం భారత రాజ్యాంగ ప్రతిజ్ఞను అధికారులు, సిబ్బందిచే చేయించారు.

**వైసీపీ ఆధ్వర్యంలో :** నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రం ప్రాంతంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి చైర్‌పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలితో పాటు పలువురు భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా గుర్తించబడిన భారత దేశానికి డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించి ఆ రాజ్యాంగాన్ని ఆమోదించిన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలలో ఉన్నతమైనదిగా గుర్తించబడిందన్నారు.




అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాలులర్పిస్తున్న ఎమ్మెల్సీ, చైర్‌పర్సన్

# మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు, కాలేజీలు, యూనివర్సిటీల యాజమాన్యాలు విద్యార్థులకు మాదకద్రవ్యాల వాడకం వల్ల జరిగే నష్టాలు, ప్రమాదాల గురించి వివరించి వాటికి సంబంధించిన వీడియోలు ప్రదర్శించి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వారి దృష్టికి వచ్చిన విషయాలను ఎస్పీకి తెలియజేయాలన్నారు. జిల్లాలో మిరప తదితర పంటల మధ్యలో గంజాయి సాగుకు అవకాశం ఉంటుందని, వ్యవసాయ శాఖ అధికారులు పర్యటనలకు వెళ్లినప్పుడు తనిఖీలు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ మాట్లాడుతూ మత్తు పదార్థాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైల్వే, ఆర్టీసీ అధికారులతో కలిసి ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు 77ప్రభుత్వ, ప్రైవేటు కళాశాల్లోఅవగాహన కల్పించడంతోపాటు హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతకుముందు ఎస్పీ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో మత్తు పదార్థాల నివారణ తీసుకుంటున్న చర్యలపై వివరించారు. జడ్పీ సీఈవో నాసర రెడ్డి, డీటీసీ శాంత కుమారి, కార్మిక శాఖ ధికారి సాంబ శివరావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వరలక్ష్మి, అటవీశాఖ అధికారి శ్యామల, ఆర్‌ఐవో గురువయ్యాశె ట్టి, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్‌పాల్, ఔషధ నియంత్రణ ఏడీ రమాదేవి, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ రంగలక్ష్మిదేవి, కేఎంసీ ప్రిన్సిపాల్ చిట్టినరసమ్మ, ఆర్టీసీ ఆర్‌ఎం శ్రీనివాసులు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

# డయాగ్నోస్టిక్ సెంటర్లను సీజ్ చేయాలి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న డయాగ్నోస్టిక్ సెంటర్లను సీజ్ చేయాలని ఏఐవైఎఫ్ జిలీల్లా అధ్యక్ష శ్రీనివాసులు, నగర అధ్యక్ష, కార్యదర్శులు బాబయ్య, బీసన్న, నాయకులు క్రిష్ణ, శివాజీ, రాజేష్ కోరారు. మంగళవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో డీఎంహెచ్‌వో భాస్కర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతులు లేకుండా డయాగ్నోస్టిక్ సెంట్లను నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. రోగుల అవసరాలను ఆసరా చేసుకొనిరూ.వేలు దోచుకుంటున్నారని ఆరోపించారు. వెంటనే వీటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



### అంబేద్కర్ స్పూర్తిగా...

# పేద విద్యార్థులకు అండగా పద్మావతి స్కూలు

## – పద్మావతి పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ వజ్రోత్సవ వేడుకలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగేలా డాక్టర్ బిఆర్ అంబెద్కర్ రంచించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శమని, మహామేధావి, రాజ్యాంగ నిర్మాత అంబెద్కర్ స్పూర్తిగా పేద విద్యార్థులకు అండగా నిలిచి ఉచితంగా విద్యనందిస్తున్నామని పద్మావతి పాఠశాల కరెస్పాండెంట్ పి. ఆశ అన్నారు.మంగళవారం 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని వజ్రోత్సవ వేడులకను పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. అంబెద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పి. ఆశ మాట్లాడుతూ అన్ని వర్గాలకు ప్రజలకు సమన్యాయం అందేలా రాజ్యాంగాన్ని రంచించి పాలన, పాలకుల విధివిధానాలపై దిశా నిర్ధేశాలను సూచిస్తు, పౌరుల హక్కులను కల్పిస్తు రచించిన రాజ్యాంగం ప్రపంచదేశాలకు ఆదర్శమని అన్నారు. అన్ని కులాలు ఒక్కటే అని స్వేచ్ఛా , సౌభ్రాతృతం, సమానత్వం కల్పించిన అంబెద్కర్‌లాంటి మహనీ యులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు, జనం కోసం జీవిస్తే జన హృదయాల్లో ఉంటావనే అంబె ద్కర్ మాటల స్పూర్తిగా తల్లిదండ్రులు లేని, పేద విద్యార్థులకు తమ



అంబెద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న ఆశ

పాఠశాలలో ఉచిత విద్యనందిస్తున్నామని అన్నారు. మహనీయుడి అడుగు జాడల్లో నడించేందుకు తమవంతుగా సహాయ సహకారాలు అందిస్తు పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్నామని అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపిపాఠశాల విద్యాశాఖ వారు నిర్వహించిన పలు రకాల పోటీల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు చందన, మదిహాలు జోనల్ స్థాయికి వెళ్లడం గర్వించదగ్గ విషయమని, వారిని అభినందించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ముర్తుజావలి, సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ కార్యకర్త నరేష్ కుటుంబాన్ని పరామర్శించిన ధార సుధీర్



మృతుడు నరేష్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న డాక్టర్ ధార సుధీర్

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పి.లింగాపురం గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త కె.నరేష్ ప్రభుత్వ మధ్యం దుకాణంలో సేల్స్‌మెన్‌గా పని చేస్తూ గత నెలలో రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకొని నందికోట్కూరు వైసీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ ధార సుధీర్ మృతుడు నరేష్ కుటుంబాన్ని కలిసి ఆయన చిత్రపటానికి నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారని, చిన్నవయస్సులో చనిపోవడం చాలా బాధకరమని, కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, పిల్లల చదువు బాధ్యత నేను తీసుకుంటానని డాక్టర్ ధారా సుధీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె.నాగార్జునరెడ్డి, జడ్పీటీసీ జగదీశ్వరరెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమలేశ్వరరెడ్డి, మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, యువనాయకులు తరున్‌కుమార్‌రెడ్డి, నాగసేనారెడ్డి, రామలింగారెడ్డి, సత్యానారాయణరెడ్డి, మహేశ్వరరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, నారాయణ యాదవ్, వెంకటస్వామి, బుజ్జి, ఓబులేసు, తదితరులు ఉన్నారు.

### శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో

# అఖండ భజనలు

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** నగరంలోని బళ్లారిచౌరస్తాలో ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం శ్రీ రామ జయరామ జయజయరామ అఖండ భజనలు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలను సమర్పించారు. కార్తీక మాస బహుళ ఏకాదశిని పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం ఉదయం 6గంటల నుంచి బుధవారం ఉదయం 6గంటల వరకు ఈ అఖండ భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి జమ్ములమ్మ, పురోహితులు హరిస్వామి, శ్యామసుందర్‌శర్మ, హనుమాన్ దీక్ష స్వాములు, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.




భజన చేస్తున్న దృశ్యం



అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎంపిడిఓ, జెడ్పిటీసీ

### బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

# అంబేద్కర్

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని ఎంపిడిఓ గీతావాణి, జెడ్పిటీసీ దొరబాబు పేర్కొన్నారు. మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవంను పురస్కరించుకొని రాజ్యాంగ కర్త అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించడం వల్లే రాజకీయ నాయకులు, అధికారులు అనుసరిస్తున్నారన్నారు. రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్యతను గ ఽరించి అధికారులతో భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి విజయభాను, ఏపిఎం జనార్ధన్, ఉపాధి హామీ పథకం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 104 సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

**మంత్రాలయంరూరల్, మేజర్‌న్యూస్:** 104 సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పెద్దయ్య, రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంత్రాలయం టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డికి వారు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని, 104 వ్యవస్థను ప్రభుత్వమే నడపాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా కేవలం రూ.50వేలు ఖర్చుతో నిర్వహించి ప్రజాధనం వృథా కాకుండా చూడాలని, 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్, డిఈఓకు జి.ఓ 7 ద్వారా వేతనాలను ఇవ్వాలని, అరవింద్ యజమాన్యం అక్రమంగా




టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డికి వినతిపత్రం సమర్పిస్తున్న 104 సిబ్బంది

వసూలు చేసిన పిఎఫ్ తిరిగి చెల్లించాలని, సీనియర్ డ్రైవర్లకు స్లాబ్‌లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 104 ఉద్యోగులు వెంకటేష్, రాజు, అయ్యప్ప, దేవప్ప, విజయ్, సురేష్, ఆశోక్, తదితరులు పాల్గొన్నారు.

# క్రైమ్ స్పాట్

## కోలుకోలేక మహిళ మృతి

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండలం లోని చిన్నవంగలి గ్రామానికి చెందిన నారాయణమ్మ (61) కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు ఎస్ఐ రమేష్ రెడ్డి మంగళవారం తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈ నెల 12న రాత్రి స్నానం చేసేందుకు గీజర్ ఆన్ చేయగా ప్రమాదవశాత్తు గీజర్ పేలడంతో తీవ్రంగా గాయపడింది.వెంటనే కుటుంబీకులు కడప జిల్లా ప్రొద్దుటూరు వైద్యశాలకు తరలించారు.మెరుగైన చికిత్సకై కర్నూలుకు తరలించారు.చికిత్స పొందుతూ కోలుకోలేక నారాయణమ్మ మృతి చెందినట్లు ఎస్ఐ వివరించారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలియజేసారు.

## కల్లంలో మిర్చి పంటకు నిప్పంటించిన దుండగులు

### 15 క్వింటాల్ మిర్చి దగ్ధం

**ఎమ్మిగనూరుటౌన్, మేజర్‌న్యూస్ :** కల్లంలో ఆరబోసిన మిర్చి పంటను గుర్తు తెలియని దుండగులు నిప్పంటించిన సంఘటన మంగళవారం అర్ధరాత్రి ఎమ్మిగనూరు మండలం ఎర్రకోట గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి ఎర్రకోట గ్రామంకు చెందిన శ్రీనివాసులు అనే రైతు తన 3 ఎకరాల పొలంలో మిర్చి పంటను వేశాడు. పంట కోత కోసి సుమారు 15 క్వింటాల మిరప సెయింట్ జోన్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎదురుగా ఆరబోశాడు. రాత్రి గుర్తుతెలియాలి వ్యక్తులు పెట్రోల్ పోసి మిరపకు నిప్పు పెట్టారు. దీంతో పొలంలో అరబోసిన మిరప మొత్తం కాలి బూడిద కాగా, సుమారు మూడు లక్షల రూపాయల వరకు నష్టపోయానని రైతు శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశాడు. ఘటనపై రైతు శ్రీనివాసులు రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు విచారణ చేపట్టారు.



మిర్చి పంట దగ్ధమవుతున్న దృశ్యం

## ఉపాధి కూలీ మృతి



మృతి చెందిన నారాయణ (ఫైల్‌ఫోటో)

**దేవనకొండ మేజర్ న్యూస్ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో ఉపాధి పనులు చేసుకుంటూ గత శుక్రవారం పని ప్రదేశంలో సొమ్మసిల్లి పోయిన బోయ కుక్కల నారాయణ (60)చికిత్స నుండి కోలుకోలేక మంగళ వారం మృతి చెందినట్లు ఫీల్డ్ అసిస్టెంట్ రామప్ప తెలిపారు. వివరాల మేరకు కుటుంబ సభ్యుల జీవనోపాదిలో బాగంగా నారాయణ తన కుటుంబ సభ్యులతో కలిసి రోజు ఉపాధి పనులకు వచ్చేవారని ఇందులో బాగంగానే గత శుక్రవారం ఉపాధి పనులు చేస్తుండగానే సొమ్మసిల్లి పడిపోయాడని వెంటనే తన కుటుంబ సభ్యులు గ్రామంలో చికిత్స చేయించగా మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తరలించారని అయితే చికిత్స నుండి కోలుకోలేక మంగళవారం మృతి చెందడం జరిగిందన్నారు.మృతుడికి భార్య కుమారుడు,కూతురు ఉన్నారు.కుటుంబ యజమాని చనిపోవడంతో తమను ప్రభుత్వమే ఆదుకోవాలని కుటుంబ సబ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

## బంగారుపేటలో దాడులు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని బంగారుపేటలో మంగళవారం ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 2,700లీటర్ల బెల్లం ఊట, 85లీటర్ల నాటుసారాను ధ్వంసం చేశారు. కన్య, బోయ మద్దమ్మ, బోయ సుధాకర్‌బాబును అరెస్టు చేశారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ శాఖ అధికారులు చంద్రహాస్, సిబ్బంది పాల్గొన్నారు.



బెల్లం ఊటను ధ్వంసం చేస్తున్న దృశ్యం

## విద్యార్థి ఆత్మహత్య

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** మండల కేంద్రమైన కొలిమిగుండ్లలోని హెయిర్ కటింగ్ విషయంలో పెద్దమ్మ మందలించిందని మనస్థాపం చెంది డి. సిద్ధి బాష (13) సోమవారం ఇంటిలో ప్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందినట్లు సి.ఐ రమేష్ బాబు మంగళవారం తెలిపారు. మృతుడు సిద్ధి బాష తల్లిదండ్రులు చిన్నప్పుడే మృతి చెందడంతో పెద్దమ్మ సిద్ధి బాషను పెంచుతూ తాడిపత్రిలో ఓ ప్రవేటు స్కూల్‌లో చదివిస్తూ ఉంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ రమేష్ బాబు తెలిపారు.

## అనుమానాస్పద మృతి

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** కొలిమిగుండ్ల మండలం పెట్నికోట గ్రామంలో అనుమానాస్పద స్థితిలో పామిడి రమేష్ (43) అనే వ్యక్తి మంగళవారం తెల్లవారుజామున ఇంటిలో మృతి చెందినట్లు సి.ఐ రమేష్ బాబు తెలిపారు. మృతుడు రమేష్ అతని భార్య రమాదేవి రాత్రి ఇంటిలో నిద్రపోయారు. అయితే తెల్లవారుజామున రమేష్ మంచం మీదనే మృతి చెంది ఉండటం ఒంటిపైన ఎలాంటి గాయాలు కానీ లేకపోవడం పట్ల ప్రస్తుతం అనుమానాస్పద స్థితి మృతిగా భావించి విచారణ చేపట్టినట్లు సి.ఐ రమేష్ బాబు తెలిపారు.

సూర్య

బుధవారం | 27 నవంబర్ 2024

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



నివాళులర్పిస్తున్న అడిషనల్ ఎస్పీ

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ జి.హుసేన్‌పీరా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు సోమశేఖర్ నాయక్, నారాయన, జావేద్, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పంటల బీమా కోసం రైతులు దరఖాస్తు చేసుకోండి : ఏ.ఓ

**బేతంచర్ల , మేజర్‌న్యూస్ :** బేతంచెర్ల పట్టణ మరియు మండల పరిధిలోని గోర్లగుట్ట గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం మండల అగ్రికల్చర్ అధికారి ఏవో కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రబీలో రైతులు ఎవరైనా శనగ , మినుము , వేరుశనగ , జొన్న , వరి , మరియు ఉల్లి , పంటలు వేసినట్లయితే రైతులు మీ సేవ కేంద్రాలలో పంట బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వేసిన పంటలకు భీమ రుసుము శనగకు ఎకరాకు రూ.84 వరి రూ.126 , జొన్నకు రూ.64, ఉల్లికి ఎకరాకు రూ.90, పంట బీమా కు రైతులు చెల్లించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ..ఈ.ఓలు మధు, ప్రజ్ఞ, అగ్రికల్చర్ అసిస్టెంట్ సద్దాం హుస్సేన్, రైతులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవానికి ఘన నివాళులు



నివాళులర్పిస్తున్న దృశ్యం

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. తదనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఒక విప్లవాత్మక లిఖత గ్రంథమని, దీనిని రచించడానికి ఎందరో మహానుభావులు ఎన్నో రకాలుగా త్యాగం చేశారో మాటాల్లో చెప్పడం కష్టమని, అంబేద్కర్ వారి మేథస్సును పూర్తి సయమాన్ని కేటాయించి రాజ్యాంగాన్ని రచించారని, వారి ఆరోగ్యాన్ని శైతం పణంగా పెట్టారని తెలిపారు. భారత దేశం ఊపిరి, గౌరవం, ఉణికి రాజ్యాంగంలో నిక్షిప్తమై దేశ ప్రజల గుండె చప్పుడై ఉందని, పవిత్ర గ్రంథమైన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం ప్రాథమిక బాధ్యతగా ఉండాలని తెలిపారు. సభ్యులచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

## యురేనియం తవ్వకాలపై తీర్మాణానికి అధికారులు హాజరుకావాలి : సర్పంచ్



వినతిపత్రం సమర్పిస్తున్న సర్పంచ్ వై.జయమ్మ

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని జక్కసానికుంట్ల గ్రామ పంచాయితీలోని మామిళ్ళపల్లె, జక్కసానికుంట్ల, రాంపురం గ్రామాల వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు యురేనియం తవ్వకాల గురించి మూడు గ్రామాల ప్రజలందరం తవ్వకాల గురించి చర్చించుకొని తీర్మానం చేసుకొనుటకు డిసెంబర్ 1వ తేదిన ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, కావున ఈ తీర్మానానికి పంచాయితీ సెక్రటరీ అయిన మీరు కూడా గ్రామ సచివాలయానికి తప్పక హాజరై, గ్రామ సభను జరిపించాలని సర్పంచ్ వై.జయమ్మ సోమవారం గ్రామాల ప్రజల సమక్షంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాగలక్ష్మి, కంబగిరిస్వామి, నాగరాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ఎంతో గొప్పది



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగం ఎంతో గొప్పందని కల్లూరు మండల ఎంపీడీవో జీఎంఎస్.రెడ్డి అన్నారు. మంగళవారం కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో భారత సంవిధాన్ దివాస్‌పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ విశిష్టతను వివరించారు. అనంతరం సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమలలో పరిపాలన అధికారిణి ప్రమీలారాణి, సిబ్బంది నగేష్ , మద్దేశ్వరమ్మ, రమాదేవి పాల్గొన్నారు.

## పేపర్ బ్యాలెట్ విధానం ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన వాజ్యం కొట్టివేత : కలెక్టర్

**నంద్యాలకల్చరల్, మేజర్‌న్యూస్ :** భారత ఎన్నికల్లో పేపర్ బ్యాలెట్ విధానాన్ని పునః ప్రవేశ పెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు మంగళవారం కొట్టివేస్త జిల్లా కేంద్రానికి ఉత్తర్వులు అందాయని జిల్లా కలెక్టర్ రాజకుమారి మంగళవారం ఒక ప్రకట నలో తెలిపారు. ఈవీఎం ట్యాంపరింగ్‌పై పిటిషనరల్ డాక్టర్ కె.ఎ.పాల్ చేసిన వాదనలను న్యాయ స్థానం తిరస్కరించిందని అన్నారు. పిటిషన్‌ను తిరస్కరించిన సందర్భంగా న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసిందని ఎన్నికలలో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈవీఎంల విశ్వసనీయతను ప్రశ్నించే నాయకుల అస్థిరతను ఎత్తిచూపిందన్నారు. పిటిషనరల్ వాదనల్లో ఎలాంటి మెరిట్‌ను కనుగొనలేదని ఎన్నికల్లో ఈవీఎంల వ్యవస్థతో రాజకీయ పార్టీలకు ఎలాంటి ఇబ్బంది లేదని జస్టిస్ విక్రమనాథ్, జస్టిస్ పి.బి.వరాలేలతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసిందని పేర్కొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



జడ్పీలో నివాళులర్పిస్తున్న దృశ్యం



మండల పరిషత్ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగం దినోత్సవం కర్నూలు జిల్లా పరిషత్ మినీ సమావేశ భవనంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో నాసరరెడ్డి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం నాసరరెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ ఎంతోమంది మేధావులు ఆలోచేనలతో రూపొందించారని తెలిపారు. దేశంలోని ప్రజలందరికీ కుల, మత, ఆర్థిక, సామాజిక సాంఘిక సమానత్వం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఏవోలు జితేందర్, సరస్వతమ్మ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**కర్నూలు ఎంపీడీవో కార్యాలయంలో:** కర్నూలు మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షురాలు వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నెహెమియా, ఎంపీడీవో రఘునాథ్, ఈవోఆర్డీ అనురాబుధ, అసిస్టెంట్ ఇంజనీర్, ముక్తార్‌బాష, కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని పరిరక్షించాలి



నివాళులర్పిస్తున్న దృశ్యం

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్:** న్యాయవాదులు సమాజంలో ప్రజల పక్షాన నిలబడి రాజ్యాంగ పరిధిలో ఉండే విధంగా పరిరక్షించాలని ది డిస్ట్రిక్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు క్రిష్ణమూర్తి, రవికాంత్‌ప్రసాద్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బార్ అసోసియేషన్ కార్యాయలంలో మంగళవారం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ దూరదృష్టితో రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నాగశేషయ్య, నాగేంద్రనాథ్‌యాదవ్, సువర్ణరెడ్డి, రాజేష్, డేవిడ్, నిత్యజీవన్‌రాజు, మహేష్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ ఇల్లు మంజూరు లక్ష్యం

### ఎమ్మెల్యే ఆదేశాలతో ప్రత్యేకంగా సర్వే



సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఎంపీడీవో, హౌసింగ్ ఏఈ

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** ఇల్లు లేకుండా ఖాళీ స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేసేలా సర్వే చేయాలని ఎంపీడీవో దస్తగిరి హౌసింగ్ ఏఈ వాసుదేవుడు సిబ్బందికి సూచనలు ఇచ్చారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్, వెల్ఫేర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్ అయ్యే వాసుదేవుడు మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదేశాలనుసారం మండలంలోని ప్రతి గ్రామంలో ఖాళీ స్థలాలు ఉండి ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారి సమాచారాన్ని సేకరించాలన్నారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ 2.0 పథకం కింద గుర్తించిన లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేసి వాళ్ళ ఇంటి నిర్మాణం చేపట్టేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఇందుకు గాను రేపటి నుండి గ్రామాలలో సర్వే నిర్వహించి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్కి ఇన్స్పెక్టర్లు చెన్నయ్య హరి, మురళి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతోపాటు వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పంటలతో అధిక దిగుబడులు : ఎడిఎ

### – ప్రకృతి వ్యవసాయ వరిపంట కోతలను పరిశీలన



ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన వరి పంటను పరిశీలిస్తున్న దృశ్యం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** రైతులు పంటల సాగులో రసాయనిక ఎరువులు, పురుగు మందులను వాడుతూ పంటలను పండిస్తున్నారని, రసాయన పద్ధతిలో కాకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలను సాగుచే స్తే తక్కువపెట్టుబడితో అధిక దిగుబడులు పొందవచ్చని వ్యవసాయ సహాలయ సంచాలకులు ఆంజనేయ అన్నారు. మంగళవారం కొత్తపల్లి మండలం పాలెంచెరువు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్దతిలో రాజు అనే రైతు పండించిన వరిపంటను కోతప్రయోగం చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్దతిలో పంటలను సాగు చేస్తే పట్టుబడి తగ్గి దిగుబడి పెరగడమే కాక మార్కెట్‌లో గిరాకి ఉంటుందన్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయ పద్దతిలో పండించిన ధాన్యాన్ని తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. రసాయన పద్ధతిలో పంటలు సాగువల్ల భూసారం కోల్పోయి పంట దిగుబడి తగ్గుతుందన్నారు. ప్రతి ఒక్కరు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గుచూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఓ మహేష్, విఎఎ జావీద్, ప్రకృతి వ్యవసాయ ఎన్ఎఫ్ఎ నాగరాజు, మల్లునాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు చర్యలు తీసుకోండి




**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** మొక్కజొన్న పంటలో కత్తెర పువ్వు నివారణకు వ్యవసాయ అధికారుల సూచనలతో రైతులు చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తిప్పాయపల్లె, సోమయాజుల పల్లె,గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని నివారణకు ఇమామెక్టి న్ బెంజోయేట్ ఎకరానికి 100 గ్రాములు లేదా స్పైనోసాడ్ ఎకరానికి 80ml లేదా కోరాజన్ ఎకరానికి 60ml లను 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. అలాగే రబిలో లోన్ తీసుకొని రైతులు నోటిఫై చేసిన పంటలకు ప్రీమియం చెల్లించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనకు అర్హత పొందవలని తెలియజేశారు. దీనికి గాను రబిలో ఎకరాకు శనగ పంటకు 420,వరికి 630, జొన్నకు 297, వేరుశనగ కు 480, ఉల్లికి 1350, అలాగే వాతావరణ ఆధారిత బీమా లో టమోటాకు ఎకరాకు రూ.1500 ప్రకారం ప్రీమియం చెల్లించాలని తెలియ జేశారు. రుణాలు తీసుకునే రైతులు బ్యాంకులే ప్రీమియం చెల్లిస్తా యని తెలియజేశారు. రుణాలు తీసుకొని రైతులు మీ సమీప కామన్ సర్వీస్ కేంద్రాలలో, రైతు సేవ కేంద్రంలో ప్రీమియం చెల్లించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ భాస్కర్, రైతు సేవా కేంద్రసిబ్బంది నగేష్ , సుశాంతి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పాతబస్తీలో ట్రాఫిక్ నియంత్రణకు కసరత్తు



పరిశీలిస్తున్న కమిషనర్

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగరంలోని పాతబస్తీలో ట్రాఫిక్ నియంత్రణకు కసరత్తు చేస్తున్నామని నగర పాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అన్నారు. మంగళవారం ట్రాఫిక్ పోలీసులు, నగర పాలక అధికారులతో కలిసి కమిషనర్ పాతబస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పాతబస్తీలో ఇరుకైన రహదారులు, అధిక జనసంచారం, రహదారులపై వాహనాల పార్కింగ్ వంటి సమస్యల నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకొని ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. పెద్దమార్కెట్ వద్ద విభాగిని ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్, ఆరోగ్యధికారి విశ్వేశ్వరరెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, ఎంఈలు సత్యనారాయణ, శేషసాయి, డీఈఈ గంగాధర్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లోకేష పాల్గొన్నారు.

## కుడా ఛైర్మెన్‌ను సన్మానించిన టీఎన్‌టీయూసీ నాయకులు



సోమిశెట్టి వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కుడా ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన సోమిశెట్టి వెంకటేశ్వర్లును మంగళ వారం నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీఎన్‌టీయూసీ నాయకులు ఘనంగా సన్మానించారు. టీడీపీ ఆవిర్భావం నుంచి టీడీపీకి సేవలందించిన సోమిశెట్టి వెంకటేశ్వర్లుకు టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు కుడా ఛైర్మన్‌గా నియమించడం అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్‌కుమార్, కర్నూలు పార్లమెంటు అధ్యక్షుడు నరసింహులు, సభ్యులు సోమశేఖర్‌గౌడ్, జి.సి.రాముడు, కెజిఎన్.రావు, శ్రీనివాసులు, శివరాముడు, ఆర్.కె.బాబు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ థరూర్‌జేమ్స్, నాగరాజు, దేవరాజు, శ్రీనివాసులు, ఉమ్మర్‌బాష , డి.ఆర్.బాబు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం



ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్:** రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలావెంకటశేషాద్రి అన్నారు. నగరంలోని ప్రసూన లా కళాశాలలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవం, వరకట్న వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ ప్రతి న్యాయ విద్యార్థి బాధ్యత అన్నారు. ఉచిత న్యాయాన్ని ప్రతి పేదవాడికి అందించడంలో విద్యార్థులు భాగస్వామ్యులు కావాలన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో లా కళాశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలి



ప్రతిజ్ఞ చేయిస్తున్న సెట్కూరు సీఈవో దీప్తి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని సెట్కూరు సీఈవో పి.దీప్తి అన్నారు. యువజన సర్వీసుల శాఖ–సెట్కూరు ఆధ్వర్యంలో మంగళవారం కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అతిపెద్ద లిఖిత రాజ్యాంగమన్నారు. అన్ని వర్గాలకు, ప్రాంతాలకు, మతాలకు, సామాన్య జనానికి స్వాతంత్ర ఫలాలు అందేలా రాజ్యాంగం రూపొందించడం జరిగిందన్నారు. 1949లో రాజ్యాంగం రూపొందగా, 1950లో అమలులోకి వచ్చిందన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు.

## శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో జన్ జాతీయ గౌరవ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** స్థానిక రామకృష్ణా డిగ్రీ కళాశాలలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం, జన్ జాతీయ గౌరవ్ వర్ష్, ఎన్‌సీసీ దినోత్సవం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, రామకృష్ణా కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి.రామకృష్ణారెడ్డి, కళాశాల ఎస్టేట్ మేనేజర్ ప్రగతి, కళాశాల ప్రిన్సిపల్ కేబీవీ సుబ్బయ్య, నోడల్ ఆఫీసర్ ఇంతియాజ్ అహ్మద్, ఎన్‌సీసీ లలితా సరస్వతి, లక్ష్మీదుర్గ, కమల్, శ్రావణకుమారి, కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ దినోత్సవం, జన్ జాతీయ గౌరవ్‌వర్ష, ఎన్‌సిసి దినోత్సవ కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. భగవార్ బిర్సా ముండా జ్ఞాపకార్థం కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం 15 నుంచి 26వ తేదీ వరకు వివిధ రకాల పోటీలు నిర్వహించామన్నారు. భారత రాజ్యాంగం కూడా అమలులోకి వచ్చిన రోజు అన్నారు. అనేక మంది మేధావులతో కలిసి ముసాయిదా కమిటీగా ఏర్పడి భారత రాజ్యాంగాన్ని రాయడం మొదలుపెట్టారన్నారు. ఎన్‌సిసి అనేది దేశనిర్మాణం కోసం, వ్యక్తి నిర్మాణం కోసం అని ఎన్‌సిసి అంటేనే ముందుగా గుర్తుకొచ్చేది క్రమశిక్షణ, పిల్లలు ఎంతో క్రమశిక్షణతో చురుకుగా అన్నింటిలో పాల్గొంటారన్నారు. ఎస్టేట్ మేనేజర్ ప్రగతిరెడ్డి మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కోసం ఎంతగానో పాటుపడ్డారన్నారు. ఎన్‌సిసి



విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న డిఎస్పీ శ్రీనివాసరెడ్డి

విద్యార్థులతో కలిసి గిరిజన ప్రాంతాలకు వెళ్లి అక్కడ పిల్లలకు చదువు ప్రాముఖ్యత తెలియజేయడం జరిగిందన్నారు. డిఎస్పీ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మనం ఇలాగా కలిసి మెలసి ఉండడానికి ముఖ్య కారణం మన భారత రాజ్యాంగం, పక్క దేశాలైన శ్రీలంక, పాకిస్తాన్ దేశాలలో వారిలో వారే గొడవలు పడుతూ కొట్టుకుంటున్నారన్నారు. విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి హెచ్ఐవి సోకిన బాధితుల పిల్లలకు ఎంతగానో సహాయ పడడం వారికి పోషణ అందించే పదార్థాలు అందజేయడం వంటి అందజేశారన్నారు. అనంతరం వివిధ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు డిఎస్పీ శ్రీనివాసరెడ్డి సర్టిఫికెట్లను అందజేశారు.

## టిడిపి పార్టీ కార్యకర్తల భరోసానిచ్చే పార్టీ

**- సంతజూటూరులో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం**

**- రూ.100 తో టిడిపి కార్యకర్తలకు 5 లక్షల భీమా**



**బండి ఆత్మకూరు రూరల్ మేజర్ న్యూస్ :** - బండి ఆత్మకూరు మండల వ్యాప్తంగా టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా జరుగుతోంది. మంగళవారం మండలంలోని సంతజుటూరు గ్రామంలో టిడిపి నాయకులు ముమ్మడి నాగేంద్రరెడ్డి, లాయర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.సభ్యత్వ నమోదులో కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ టిడిపి పార్టీ కార్యకర్తలకు భరోసా కలిగించే పార్టీ అని తెలిపారు. కేవలం 100 రూపాయలతో పార్టీ సభ్యత్వం నమోదు చేసుకుంటే 5 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. టిడిపి కార్యకర్తలకు భరోసానిస్తూ పలు సంక్షేమ పథకాలను కార్యకర్తలకు ప్రత్యేకంగా అందించే పార్టీ దేశంలో లేదని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు,4 వేలకు పెంచిన పెన్షన్లు పలు సంక్షేమ పథకాలతో ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందిందని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముమ్మడి నాగేంద్రారెడ్డి ,మాజీ సర్పంచ్ సత్యరాజు, భూమా బైరెడ్డి , బూత్ కన్వీనర్ చాంద్ భాషా, యలగల తిరుపాలు, యలగల చిన్నస్వామి ,అన్నెపోగు సుబ్బరాయుడు ,ఎర్రన్న విజయుడు, సుధాకర్ ,సునీల్, నాని ,చంద్ర ,మౌలీష్ రెడ్డి, ముమ్మడి భాస్కర్ రెడ్డి, పాలనాగిరెడ్డి ,కొర్రపోలు ,జగన్ మాదిగ, నత్తి వెంకటేశులు విజయ్, రమేష్ గంటేపొగు బాబు శ్రీనువాసులు ముమ్మడి భాస్కర్ రెడ్డి శంకర్ రెడ్డి, నరసప్ప వెంకటయ్య బాలసుబ్బయ్య రవి దర్గయ్య నాగన్న ఎల్లయ్య టిడిపి నాయకులు మేదర్ కాలనీవాసులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యసేవలు అందించాలి

### జీజీహెచ్ సూపరింటెండెంట్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** క్యాజువాలిటీకి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ కె.వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం జీజీహెచ్‌లో జనరల్ మెడిసిన్, సూపర్‌స్పెషాలిటీ విభాగపు వైద్యులతో సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ హాస్పిటల్, ఐపీ డిశ్చార్జ్ పెంచాలన్నారు. ఆసుపత్రి పలు విభాగాల్లో అడ్మిషన్‌లో ఉండే కేసులను క్యాజువాలిటీకి పంపకుండా అక్కడే ట్రీట్‌మెంట్ అందించే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సూపరింటెండెంట్లు శ్రీరాములు, సీతారామయ్య, వెంకటేశ్వరరావు, హేమనళిని, ఇక్బాల్‌హుసేన్, లక్ష్మిభాయి, విద్యాసాగర్, రాజశేఖర్, ఆనంత్, ప్రశాంత్, శివబాలనగాంజన్, సావిత్రిభాయి పాల్గొన్నారు.



సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

## మారుమూల గ్రామాల అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మారు మూల గ్రామాలలో అన్ని సౌకర్యాలు కల్పించి వాటిని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గిత్త జయ సూర్య తెలిపారు. మంగళవారం సంగమేశ్వరం వద్ద 45 ఏళ్ళ సుదీర్ఘ పోరాటానికి అంధకారంలో మగ్గుతున్న మూడు గ్రామాలలో వెలుగులు నింపేందుకు విద్యుత్ లైన్ ఏర్పాటుకు భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రూ.96,16,000 నిధులతో సంగమేశ్వరం నుంచి జానాలగూడెం, బలపాలతిప్ప, సిద్ధేశ్వరం గ్రామాలకు విద్యుత్ సౌకర్యంను కల్పిస్తున్నట్లు తెలిపారు.



విద్యుత్ పోల్స్‌కు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే జయసూర్య

స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు గడుస్తున్నా ఇప్పటికీ ఈ గ్రామాలలో విద్యుత్‌లేక సోలార్‌తోనే అంధకారంలో మగ్గుతున్నట్లు తెలిపారు. 20 రోజుల్లోనే ఈ గ్రామాలకు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయసూర్య

విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యం కల్పించాలని అధికారులను కోరారు. ప్రభుత్వాలు మారినా ఎవరూ వీరి జీవన స్థితిని మార్చలేదని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే వీరిపై ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. 2014 లోనూ మాంద్ర శివానందరెడ్డి సహకారంతో ఈ గ్రామాలకు రోడ్డు సౌకర్యం మంజూరైందని అన్నారు. సంగమేశ్వరం, కొలనుభారతీ క్షేత్రాలను పర్యాటక రంగాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. అనంతరం సంగమేశ్వరం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కొత్తపల్లి, నాగంపల్లి గ్రామాలలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ సుధాకర్, ఏడీ రామసుబ్బయ్య, డీఈ జయశంకర్, తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీవో మేరీ, జడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, మాంద్ర సురేంద్రనాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ నారపురెడ్డి, సుధాకర్, శివారెడ్డి, బుచ్చిరెడ్డి, జెడ్ వెంకటరెడ్డి, నాగేశ్వరయాదవ్, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు రాజ్యాంగం పట్ల చట్టం పట్ల అవగాహన పెంచుకోవాలి



మాట్లాడుతున్న 5 వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఆర్ వి వి ఎస్ మురళి కృష్ణ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** విద్యార్థులు రాజ్యాంగ పట్ల చట్టం పట్ల అవగాహన పెంచుకోవాలని ఐదవ ఆదరణ జిల్లా న్యాయమూర్తి ఆర్ వి వి ఎస్ మురలీకృష్ణఅన్నారు. 75వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారంఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆళ్లగడ్డ ఆధ్వర్యంలో అపుస్మ ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమిర్ భాష ఆధ్వర్యంలో ప్రజ్ఞ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథులుగా అయిదవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఆర్ వి వి ఎస్ మురలీకృష్ణ, విశ్రాంతి జిల్లా న్యాయమూర్తి కాశీభట్ల శివప్రసాద్, ప్రజ్ఞ విద్యాసంస్థల చైర్ పర్సన్ హేమలత రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా భారతమాత, భారత రాజ్యాంగం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయిదవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఆర్.వి. వి.ఎస్ మురలీకృష్ణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషిని కొనియాడారు. భారత రాజ్యాంగం అత్యంత పవిత్రమైనదని ఉన్నతమైనదని మన రాజ్యాంగం ఏ ఉద్దేశంతో అయితే రాయబడిందో వివరించారు. విద్యార్థులు రాజ్యాంగం పట్ల, చట్టాల పట్ల, సామాజికపరంగా అవగాహన పెంచుకొని భారత రాజ్యాంగాన్ని గౌరవించాలన్నారు. చదువుతోపాటు సంస్కారవంతులుగా రాణించాలన్నారు. దేశ అభివృద్ధికి సేవ చేయాలనే సంకల్పంతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. విశ్రాంతి జిల్లా న్యాయమూర్తి శివప్రసాద్ రాజ్యాంగం గురించి వివరించారు. భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని జిల్లా న్యాయమూర్తి ఆర్ వి వి ఎస్ మురలీకృష్ణని, విశ్రాంతి జిల్లా న్యాయమూర్తి కాశీ ప్రసాద్ ని అమిర్ భాష శాలువతో సన్మానించారు.

# మండలంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



ఎంపిడిఓ కార్యాలయంలో నివాళులర్పించిన దృశ్యం

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** మండలంలో ఘనంగా భారత రాజ్యాంగం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల ఎంపిడిఓ కార్యాలయం నందు ఎంపిడిఓ.రాణెమ్మ ఆధ్వర్యములో మండల పంచాయితీ రాజ్, ఆర్ డబ్ల్యే, ఎస్, ఉపాధి హామీ అధికారుల సమక్షంలో భారత రాజ్యాంగ నిర్మాత డా,, బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఈ సందర్భంగా ఎంపిడిఓ. రాణెమ్మ మాట్లాడుతూ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని సంవిదాన్ దినోత్సవ్ అని కూడా పిలుస్తారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఏటా నవంబర్ 26న నిర్వహిస్తారు. 1949 సంవత్సరంలో రాజ్యాంగా విధాన సభ ద్వారా రాజ్యాంగాన్ని ఆమోదించబడింది. 1950 జనవరి 26న భారతరాజ్యాంగం అమలులోకి వచ్చింది. రాజ్యాంగం భారతదేశాన్ని సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా స్థాపించిందన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భరత రాజ్యాంగం ఏర్పడిన 66 ఏళ్ల తరువాత తొలిసారిగా 2015లో అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా నవంబర్ 26న మొదటి రాజ్యంగా దినోత్సవాన్ని కేంద్రం నిర్వహిందని ఈఓఆర్డి ఈశ్వరయ్య స్వామి తెలిపారు. నవంబర్



సి.బెలగల్ సర్పంచ్ ఆధ్వర్యములో నివాళులర్పించిన దృశ్యం

26న భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రతి భారతీయుడు ఘనంగా జరుపుకోవాలని ఉపాధి హామీ ఈసీ రంగస్వామి సూచించారు. మండల కేంద్రము బస్టాండ్ సెంటర్లో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి గ్రామ సర్పంచ్ పాండు రంగన్న ఆధ్వర్యములో పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు.

# రాజ్యాంగం ద్వారానే అన్ని వర్గాలకు సమన్యాయం

(మొదటిపేజి తరువాయి..)

పి.రంజిత్‌బాషా, ఎమ్మెల్సీ మధుసూదన్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తదితరులు రాజ్యాంగ రూపకర్త డా.బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎంతోమంది మహానుభావులు దశాబ్దాల తరబడి చేసిన త్యాగాల ఫలితంగాదేశానికి స్వేచ్ఛా,స్వాతంత్ర్యాలు లభించాయని,ఆ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను బాధ్యతాయుతంగా వినియోగించుకునేలా డా.బాబాసాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో ఒకగొప్ప రాజ్యాంగాన్ని రూపొందిం చారన్నారు. ఈ రాజ్యాంగం ద్వారా దేశాన్ని అన్ని విధాలా పురోగతి వైపు ఏ విధంగా తీసుకెళ్లాలని దిశా నిర్దేశం చేశారన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గుర్తు చేసుకుంటూ,రాజ్యాంగ స్ఫూర్తితో మనమందరం ముందుకు వెళ్లాలని మంత్రి సూచించారు. సమాజంలో ప్రతి పౌరుడు భారత రాజ్యాంగానికి కట్టుబడి ఉండాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు. 1949, నవంబర్ 26 న భారత రాజ్యాంగాన్ని దత్తత చేసుకోవడం జరిగిందని, 1950 జనవరి 26 న రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా రాజ్యాం గాన్ని రచించిన డా.బాబా సాహెబ్ అంబేద్కర్ ను, మన దేశ స్వాతంత్ర్యం కోసం పాటుపడిన మహనీయులందరినీ స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ రాజ్యంగంలో పొందుపరిచిన అంశాలను ఆచరిస్తూ, డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా కృషి చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్ అధికారులచే రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేయించారు.

# రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్ షిప్ ట్రోఫీ సాధించిన నంద్యాల క్రీడాకారులు

**12 స్వర్ణ,12 రజత,15 కాంస్య పతకాలు**

**విజేతలను అభినందించిన డాక్టర్ రవి కృష్ణ**

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** గత ఆదివారం ప్రొద్దుటూరు లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓపెన్ జీత్ కునే డో కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో నంద్యాల క్రీడాకారులు 12 స్వర్ణ,12 రజత, 15 కాంస్య పతకాలు సాధించి ఓవరాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా నంద్యాల క్రీడా సమాఖ్య కార్యాలయంలో జరిగిన అభినందన కార్యక్రమంలో నంద్యాల జిల్లా జీత్ కునే డో కరాటే సంఘం అధ్యక్షులు,రాష్ట్ర మాజీ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులను, వారికి శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్లు బాలకృష్ణ,నవీన్, జయచంద్రలను అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ వివిధ జిల్లాల నుండి 350 మంది కరాటే క్రీడాకారులు పాల్గొన్న రాష్ట్ర స్థాయి పోటీలలో నంద్యాల కరాటే మాస్టర్ల ఉన్నత శిక్షణ వలన నంద్యాల క్రీడాకారులు ఏకంగా మొత్తం 39 పతకాలు సాధించి ఓవరాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీ కైవసం చేసుకోవడం అభినందనీయమన్నారు. కరాటే క్రీడ విద్యార్థులలో ఆత్మస్థైర్యం నింపుతుందని, ఏకాగ్రత ,క్రమశిక్షణ,విజయకాంక్ష పెంచుతుందని, గెలుపు ఓటములను సానుకూల దృక్పథంతో స్వీకరించే తత్వం అలవడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులతో పాటు కరాటే మాస్టర్ బాలకృష్ణ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఫిజికల్ బ్యాలెట్ వ్యాజ్యాన్ని కొట్టేసిన సుప్రీం కోర్టు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఫిజికల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించాలని మత ప్రచారకుడు డాక్టర్ ఏకే పాల్ దాఖలు చేసిన వ్యాజ్యాన్ని సుప్రీం కోర్టు మంగళవారం కొట్టేసింది. ఈ విషయంపై ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్ తెలుపగా ఆమె ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాలాకు పాల్పడినట్లు రుజువైతే అభ్యర్థులపై కనీసం ఐదేళ్ళు అనర్హత వేటు వేయాలని ఎన్నికల సంఘానికి ఆదేశాలు జారీ చేశామని, ఇతర అభ్యర్థనలతో పాటు కోరడం జరిగిందని, ఫిటీషనర్ తరుపున డాక్టర్ కేఏ పాల్ మొదట జస్టిస్ విక్రయ్‌నాథ్, జస్టీస్ పీవీ వరలేలతో కూడిన దర్మాసనం ముందు సమర్పించారు. జస్టిస్ నాథ్ మాట్లాడుతూ మీరు ఇంతకు ముందు కూడా పిల్స్ దాఖలు చేశారని, ఇంత అద్బుతమైన ఆలోచన మీకు ఏలా వచ్చాయని అడుగగా పిటీషనల్ స్పందిస్తూ తాను ఇప్పుడు లాస్ ఏంజిల్స్‌లో జరిగిన గ్లోబెల్ పీస్ సమ్మిట్ నుంచి వస్తున్నానని, శనివారం జరిగిన శిఖరాగ్ర సదస్సు ఘన విజయం తరువాత ఇప్పుడే వచ్చానని, ఈ పిల్‌లో నాకు మద్దతుగా 180 మంది రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, న్యాయమూర్తులు ఉన్నారని పేర్కొన్నారు. ఈ పిల్‌ను జస్టిస్ నాథ్ కొట్టి వేస్తూ ఎన్నికల్లో ఒక వేళ మీరు గెలిస్తే ఈవీఎంల ట్యాపరింగ్ జరగలేదని, ఓడిపోతే ఈవీఎంలను ట్యాపరింగ్ చేశారని చెప్పడం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు.



కలెక్టర్ రాజకుమారి

## హైవే నిర్మాణ పనులకు ఆటంకం కలిగించరాదు -తహశీల్దార్ సుభద్రమ్మ



**పాములపాడు మేజర్ న్యూస్ :** నేషనల్ హైవే 340 సి నిర్మాణ పనులకు ఆటంకం కలిగించరాదని తహసిల్దార్ సుభద్రమ్మ తెలిపారు. మంగళవారం మండలంలోని రుద్రవరం గ్రామ సమీపంలో ఉన్న జెరుసలెం శాల వద్ద నిర్వాహకులతో మాట్లాడారు. కాగా చర్చి కూలు స్తామంటే ఒప్పుకోమని భక్తులు తహసిల్దార్‌తో చెప్పారు. కాగా ఇప్పటికే రెండు పర్యాయా లు నోటీసులు ఇవ్వడం జరిగిందని జాతీయ రహదారి నిర్మాణం కోసం సేకరించిన స్థలం విషయంలో ఏ లాంటి అభ్యంతరాలు చెప్పరాదన్నారు. షెడ్డు నిర్మాణానికి ఉపయోగించిన స మెటీరియల్ స్వతహాగా తీసుకోవాలని లేదంటే కూల్చడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఆమె వెంట వీఆర్వో రాము తదితరులు ఉన్నారు.

# ఘనంగా బారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**బనగానపల్లె,మేజర్‌న్యూస్ :** బనగానపల్లె మండలం స్థానిక డిఆర్‌డిఏ (వెలుగు) కార్యాలయంలో మంగళవారం భారత రాజ్యాంగదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ రమణ హాజరై జాతిపిత మహాత్మ గాంధీ,బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరంవారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగ ప్రవేశిక యొక్క ప్రాముఖ్యత ఆవశ్యకత గురించి క్లుప్తంగా వివరించారు. అలాగే భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ , మహాత్మా గాంధీ గురించి కొనియాడారు. అనంతరం ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ యొక్క సూపర్వైజర్ మహిళలపై జరుగుతున్న హింసాత్మక సంఘటనల్లో భాగంగా, బాల్య వివాహాలు అరికట్టాలి, అత్యాచారాలు,స్త్రీ పురుషులకు సమాన భాగస్వామ్యం సమాజంలో కల్పించాలి అనే మొదలగు అంశాలతో కూడిన జెండర్‌కు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది,ఎన్.ఆర్.ఈ.జి. ఎస్. ఏపిఓ రేష్మ ,ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ సిబ్బంది, ఏపిఎం.డాక్టర్. అడ్డాకుల శ్రీనివాస్ వారి సిబ్బంది, ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ యొక్క సూపర్వైజర్స్ ,విఓఏలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# చేతివృత్తులతో మహిళలు స్వశక్తితో ఎదగాలి

**రెడ్‌క్రాస్ కర్నూలు జిల్లా కోశాధికారి డాక్టర్ రఘునాథ్‌రెడ్డి**

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** చేతి వృత్తుల ద్వారా మహిళలు స్వశక్తితో ఎదగాలని రెడ్‌క్రాస్ కర్నూలు జిల్లా కోశాధికారి డాక్టర్ రఘునాథ్‌రెడ్డి, కెవి.సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్ కెవి.సుబ్బారెడ్డిలు అన్నారు. మండల కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో గత సంవత్సరం నుండి రెడ్‌క్రాస్ సొసైటీ భవనంలో ఏర్పాటు చేసిన మహిళలకు కుట్టు శిక్షణ శిబిరంలో కుట్టు శిక్షణలో నైపుణ్యం సాధించిన మహిళలకు మంగళవారం స్థానిక తహశిల్దార్ కార్యాలయంలోని సమావేశ భవనం నందు వెల్దుర్తి తహశిల్దార్ చంద్రశేఖర్‌వర్మ, కెవి విద్యా సంస్థల అధినేత కేవి.సుబ్బారెడ్డి, రెడ్‌క్రాస్ మాజీ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి శ్రీనివాసులు, కోశాధికారి రఘునాథరెడ్డి, వెల్దుర్తి మండల రెడ్‌క్రాస్ అధ్యక్షుడు కేపి.ఆచారి, ఏఎస్సైల చేతుల మీదుగా మహిళలకు కుట్టు శిక్షణ నైపుణ్య సర్టిఫికేట్లను అందించారు. అంతకుముందు భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ అధ్యక్షులు గోవిందరెడ్డి, పరమేష్, భాగ్యలక్ష్మి కుట్టు శిక్షణలో నైపుణ్యం పొందిన మహిళలు పాల్గొన్నారు.



మహిళలకు సర్టిఫికేట్లు అందించిన రెడ్‌క్రాస్ సభ్యులు, ముఖ్య అతిధులు

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**గడివేముల మేజర్ న్యూస్ :** 75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు గడివేముల లోని కేజీబీవీ పాఠశాలలో మండల విద్యాధికారి విమల వసుంధర దేవి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి విమల వసుంధర దేవి మాట్లాడుతూ ప్రజాస్వామానికి హక్కు లే పునాదులు అని, భారతదేశంలో ఎలాంటి వివక్షలకు తావు లేకుండా అందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తున్నాయి అంటే అది రాజ్యాంగ గొప్పతనమే అన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లోని మన రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందని, అందరికీ సమానంగా చూడాలని, అందరికీ అవకాశాలు ఇవ్వాలని ఏ వ్యక్తికైనా తనకు నచ్చిన మతాన్ని స్వీకరించొచ్చని, ఎవరికైనా ప్రశ్నించే హక్కు ఉంటుందని ఎవరైనా రాజకీయాల్లోకి వచ్చి అధికారాన్ని చేపట్టవచ్చున్నారు. ఇలా అనేక హక్కుల్ని కూడా రాజ్యాంగం కల్పించినవే అన్నారు. అనంతరం క్విజ్ కాంపిటీషన్ మరియు ఎస్సే రైటింగ్ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ .ఓ రుబీనా ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రూరల్ పోలీస్ స్టేషన్లో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హాజరైన డిఎస్పి రవికుమార్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సేవలను ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ కంబగిరి రాముడు,డీఎస్పీ కార్యాలయ సిబ్బంది, రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



పూలమాలవేసి నివాళులర్పిస్తున్న డి.ఎస్.పి, సీఐ

## సాయుధ దళాల కుటుంబాల సంక్షేమానికి సహకరించాలి



పతాక స్టిక్కర్స్, కార్ ఫ్లాగ్స్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్ న్యూస్ :** దేశ రక్షణకు నిరంతర సేవలు అందిస్తూ యుద్ధ సమయంలో అమరులు, పదవి విరమణ చేసిన సాయుధ దళాల కుటుంబాల సంక్షేమానికి అన్ని వర్గాల ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పిలుపునిచ్చారు.మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో త్రిసాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా సాయుధ దళాల పతాక స్టిక్కర్స్, కార్ ఫ్లాగ్స్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్రిసాయుధ దళాల సేవలు కీలకమని, దేశ సేవలో వీర జవానుల సేవలు మరువలేనివన్నారు. ప్రతి ఏడాది డిసెంబర్ 7వ తేదీన దేశవ్యాప్తంగా సాయుధ దళాల పతాక దినోత్సవం జరుపుకుంటామన్నారు. సాయుధ దళాల కుటుంబాలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ప్రత్యేక నిధికి విరివిగా విరాళాలు అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారి రత్న రూత్, సూపరింటెండెంట్ మహేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మిడుతూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ దశరథ రామయ్య, కుమార్, మరియు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఎస్ఓ విజయలక్ష్మి ఆధ్వర్యంలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.1949 నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ ముసాయిదపై అందరి యొక్క ఆమోదం తెలుపుతూ సంతకాలు చేశారు.రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవాలని భారత ప్రభుత్వం 2015 వ సంవత్సరంలో గెజెడ్ ద్వారా ప్రకటించిందని నవంబర్ 26 న భారత న్యాయ దినోత్సవంతో పాటు భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించడంలో ఎంతో కృషి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి సేవలను స్మరించుకుంటూ నవంబర్ 26 న భారతదేశం యొక్క రాజ్యాంగ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలని రాజ్యాంగ దినోత్సవంగా నిర్ణయించి ప్రతి ప్రభుత్వం కార్యాలయాల్లో ఆయన సేవలను స్మరించుకున్నారు.కేజీబీవీ పాఠశాలలో సంస్కృతిక కార్యక్రమాలు చక్కగా బాలికలు కళా ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులకు పాఠశాల ఎస్ఓ బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏవో సురేష్ సీనియర్ అసిస్టెంట్ శ్రీరాములు,పంచాయితీ కార్యదర్శులు గోవిందు,ఎన్ అనురాధ,ఉమ తదితరులు కేజీబీవీ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ దినోత్సవమును మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వ్యాసరచన,వకృత్వ పోటీలను నిర్వహించారు ప్రతీ ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవాలని భారత ప్రభుత్వం 2015 నవంబర్ 19న గెజిట్ న విడుదల చేసిందని,భారతీయ పౌరులు వారి హక్కులు మరియు విధుల గురించి అవగాహన కలిగి ఉండాలని ఎస్ పి జి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు నలినీ ప్రియదర్శిని, బర్డ్స్ హై స్కూల్ సింధూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీవయ్య, కోటయ్య, విజయలక్ష్మి అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ, భారత మొదటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ నేతృత్వంలోని భారత రాజ్యాంగ పితామహుడు డా.బాబాసాహెబ్ అంబేద్కర్ సారధిగా డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటైంది. చాగలమర్రిలోని అంబేద్కర్ సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంకు మండల మాల మహానాడు అధ్యక్షుడు కమటం నాగేష్ పూలమాలు వేసి నివాళులర్పించారు.రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఎంతగానో శ్రమించారు.రాజ్యాంగమంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనే కాదు కోట్లాది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభించాలన్నది ఆయన ప్రధానాశయం. ఆయన కృషి ఫలితంగానే ప్రపంచంలోనే కొత్తదైన రాజ్యాంగం రూపుదిద్దుకుంది అని వారు తెలియజేశారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు అనంతరం ఎస్పీజీ హైస్కూల్లో రాజ్యాంగ ప్రతులను ఢిల్లీ ఎర్రకోట, ఇండియా గేటు గ్లోబు, వస్త్రాలు నెసె రాట్నం వివిధ శటకాలను నిర్వహించి ప్రదర్శించారు. అనంతరం సోషల్ డే నిర్వహించారు. పోటీలు నిర్వహించి పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజీవ్ స్టెల్లా నయోమి, స్వామి రెడ్డి, వినోద్, లక్ష్మణ్, అజ్మీత్, గౌస్ మోహిద్దీన్, నాగేంద్ర కుమార్, విజయ్ కుమార్ జయన్న, వెంకటరామిరెడ్డి,సుబ్బారెడ్డి,ఇజాజుద్దీన్ నాయకులు కొత్త మాస సాగర్, పట్న ఓబులేసు రత్నమయ్య , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఎమ్మిగనూరులో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శేషఫణి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వీరేంద్ర గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

**రావుస్ కళాశాలలో :**

రాజ్యాంగంలోని చట్టాలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు గురు రాజా రావు పేర్కొన్నారు. రావుస్ కళాశాల సీఈ వో తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో కళాశాలలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రావుస్ కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

## అంబేద్కర్ ఆశాయలు అందరికీ ఆదర్శం

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ ఆశయాలు అందరికి ఆదర్శనీయం అని గ్రామ మేజర్ సర్పంచ్ హైమావతి, కార్యదర్శి సతీష్ ఎంఈవో రామాంజినేయులు అన్నారు. మంగళవారం రాజ్యంగ దినోత్సవ వేడుకలను మండలంలోని పలు పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. అలాగే గ్రామపంచాయతీ కార్యాయలంలో గ్రంథాలయంలో ఉన్నత పాఠశాలల్లో ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన దేశంకు చేసిన సేవలను ఈ సందర్భగా వక్తలు గుర్తు చేశారు. చిన్న పెద్ద కులం, మతం అని లేకుండా ప్రతి ఒక్కరికి సమానంగా న్యాయం జరగడం కోసం అంబేద్కర్ రాజ్యాంగాన్ని నిర్మించారన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని ఆయన మనకు అందించారని తెలిపారు. అలాగే కేవీపీఎస్ సంఘం ఆధ్వర్యంలో కూడా సాగింది. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మలాంగ్, సుబాన్, అనిల్, ఆడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్ మలాంగ్, సుబాన్, కరుణాకర్, మారేష్, పెద్దకర్రెన్న, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





## ఘనంగా 75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



అంబేద్కర్ చిత్రపటానికిపూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** మండల కేంద్రమైన దొర్నిపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు 75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఎంపిడిఒ కె. సావిత్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ కె. సావిత్రి మాట్లాడుతూ 1949 నవంబరు 26న రాజ్యాంగం ఆమోదించబడిందని 1950 జనవరి 26న అమలు చేయబడిందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ గాంధీజి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం రాజ్యాంగ ప్రవేశిక చదివి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మన భారత రాజ్యాంగం ఎంతో గొప్ప ఆదర్శవంతమైన రాజ్యాంగమని భారత రాజ్యాంగాన్ని రచించిన మహానుభావులు ప్రజలందరి మదిలో ఉన్నారని పలుమార్లు మేధోమదనం అనంతరం రాజ్యాంగం రూపొందిందని మండల విద్యాశాఖ అధికారి కె. మనోహర్ రెడ్డి అన్నారు. ప్రతి సంవత్సరం నవంబరు 26న సంవిధాన్ దివస్ దేశ వ్యాప్తంగా జరపుకుంటారని నవంబరు 26న 1949లో భారత రాజ్యాంగం అంగీకరించబడిన రోజును గుర్తు చేస్తుందని ఆరోజు రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు మొదలుపెట్టారని కానీ అది 1950 జనవరి 26న పూర్తిగా అమలులోకి వచ్చిందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివొ కె. సావిత్రి, మండల విద్యాశాఖ అధికారి కె. మనోహర్ రెడ్డి, ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ ఎపిఒ గంగన్న, జూనియర్ అసిస్టెంట్ వెంకటరమణ, సీనియర్ అసిస్టెంట్ పద్మ, కార్యాలయ సిబ్బంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే అఖిలప్రియను

## కలిసిన న్యాయవాదులు

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్:** కర్నూల్ లో హైకోర్టు బెంచి ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం ఆళ్లగడ్డ న్యాయవాదులు మంగళవారం ఎమ్మెల్యే అఖిలప్రియను ఆమె కార్యాలయంలో కలిశారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో కర్నూలులో హైకోర్టు బెంచి ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించడంతో జిల్లా వ్యాప్తంగా న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.ఇందులో భాగంగా ఎమ్మెల్యే అఖిలప్రియను ఆళ్లగడ్డ న్యాయవాదులు కలిసి శుభాకాంక్షలు తెలిపి తమ సమస్యలు తెలిపారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే న్యాయవాదుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు..



# కుల, మతాలకతీతంగా ప్రజలకు సేవ చేస్తున్నా

## - రాష్ట్ర మంత్రి టి.జి భరత్

**కర్నూలు, మేజర్ న్యూస్ :** కుల,మతాలకు అతీతంగా తాను ప్రజలకు సేవ చేస్తున్నానని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూల్ నగరంలోని మహమ్మదీయ వక్ఫ్ కాంప్లెక్స్ కేర్ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని న్యూ సిటీ, ఓల్డ్ సిటీలోని రెండు మసీదులకు ఫ్రీజర్ బాక్స్‌లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ మహమ్మదీయ వక్ఫ్ కాంప్లెక్స్ కేర్ కమిటీ చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. నాయకుడు మంచివారైతే ప్రజలకు మేలు జరుగుతుందనడానికి ఈ కమిటీ చేస్తున్న కార్యక్రమాలే నిదర్శనమన్నారు. మహమ్మదీయ వక్ఫ్ కాంప్లెక్స్ కు 90 లక్షల నుండి కోటి రూపాయల వరకు ఆదాయం ఉందని, ఈ నిధులతో మైనార్టీల కోసం ఎన్నో కార్యక్రమాలు చేయవచ్చన్నారు. మహమ్మదీయ వక్ఫ్ కాంప్లెక్స్ లో నాలుగున్నర సెంట్లు స్థలం ఖాళీగా ఉందని, అందులో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయనున్నట్లు తన దృష్టికి తీసుకువచ్చారని, ఇందుకు తాను సమ్మతించానని వెల్లడించారు. గత ఎన్నికల్లో తనకు మైనార్టీల నుంచి తక్కువ శాతం ఓట్లు వచ్చాయని అయినప్పటికీ వారిపై ఎలాంటి కోపం లేదని టి.జి భరత్ తెలిపారు. తాను ప్రజాప్రతినిధిగా ఎన్నికైన నేపథ్యంలో అన్ని మతాలు, కులాలను సమానంగా స్వీకరించి వారికి సేవలు అందిస్తానని చెప్పారు. ఇదే సమయంలో ప్రజలు కూడా వాస్తవాలు తెలుసుకొని మంచి చేసే వారికి అండగా ఉండాలని ఆయన సూచించారు. ఇటీవల కుక్కల దాడిలో గాయపడిన వారిలో 90 శాతం మంది మైనార్టీలు ఉన్నారని, తాను ఎలాంటి ఆలోచన చేయకుండా వారికి మెరుగైన వైద్యం అందించడంతోపాటు వారికి నగరపాలక సంస్థల నుంచి ఒక్కొక్కరికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించిన విషయాన్ని గుర్తు చేశారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పరిశ్రమల శాఖ ద్వారా ఈ ప్రాంతంలో పరిశ్రమలు వస్తాయని, ఇందులో కులాలు మతాలకు అతీతంగా ప్రతిభ ఉన్న వారికి మాత్రమే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో భాగంగా 8 మంది పేద ముస్లిం యువతుల వివాహాలకు ఒక్కొక్కరికి 3 వేల రూపాయల చొప్పున కమిటీ తరుపున చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని సబీనా పర్వీన్, కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఇబ్రహీం, ప్రధాన కార్యదర్శి గౌస్ రబ్బాని, తెదేపా సీనియర్ నాయకులు జహంగీర్, అబ్బాస్, హమీద్, కమిటీ సభ్యులు రమీజ్ బాషా, షేక్ మహబూబ్, షేక్ అబ్దుల్ మునాఫ్, తదితరులు పాల్గొన్నారు.




# సాయుధ దళాల కుటుంబాల సంక్షేమానికి సహకరించాలి

## – జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** దేశ రక్షణకు నిరంతర సేవలు అందిస్తూ యుద్ధ సమయంలో అమరులు, పదవి విరమణ చేసిన సాయుధ దళాల కుటుంబాల సంక్షేమానికి అన్ని వర్గాల ప్రజలు తమ వంతు సహాయ, సహకారాలు అందిచాలని జిల్లా కలెక్టర్ జి.రంజిత్‌బాష అన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో త్రిసాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా సాయుద దళాల పతాక స్టిక్కర్స్, కార్‌ఫ్లాగ్స్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్రిసాయుధ దళాల సేవలు కీలకమని, దేశసేవలో వీరజవానుల సేవలు మరువలేనివన్నారు. ప్రతి ఏడాది డిసెంబర్ 7వతేదీన దేశవ్యాప్తంగా సాయుధ దళాల పతాక దినోత్సవం జరుపుకుంటామన్నారు. సాయుధ దళాల కుటుంబాలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ప్రత్యేక నిధికి విరివిగా విరాళాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారి రత్నరూత్, సూపరింటెండెంట్ మహేంద్రమ్మ పాల్గొన్నారు.



స్టిక్కర్స్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్

# ఉషా క్రీడాకారులను అభినందించిన టీజీ వెంకటేష్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** జాతీయ స్థాయి సబ్ జూనియర్ ఉషా పాల్గొంటున్న జిల్లా క్రీడాకారులను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అభినందించారు. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని మంచి ప్రతిభ చూపి పతకాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకరావాలని ఆకాక్షించారు. అనంతరం క్రీడాకారులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.


టీజీ వెంకటేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

# మెగా మార్ట్ సూపర్‌మార్కెట్‌ను ప్రారంభించిన మంత్రి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని ఆత్మకూరు బస్టాండ్ సర్కిల్‌లో బండారు నాగరాజు, హరినాథ్‌రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన మెగా మార్ట్ సూపర్‌మార్కెట్‌ను రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్‌లు ముఖ్య అతిథులుగాహాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న నంద్యాల పట్టణంలో నాణ్యతతో కూడిన వస్తువులను అందజేయాలనే ఉద్దేశంతో సూపర్‌మార్కెట్‌ను ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. ఈకార్యక్రమంలో పసుపులేటి నారాయణ, శ్రీనివాసులు, కామిని మల్లికార్జున, మిడత మురళి, పల్లె వెంకటసుబ్బయ్య, కొమ్ము శ్రీహరి, రవి, తదితరులు పాల్గొన్నారు.


మెగా మార్ట్ ప్రారంభం అనంతరం మార్ట్‌ను పరిశీలిస్తున్న మంత్రి ఫరూక్



నాడు-నేడు కార్యక్రమంతో కార్పొరేట్ స్కూలుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలతో పాటు ప్రభుత్వ కళాశాలల్లో రూపురేఖలను మార్చేశామన్నారు. కానీ క్షేత్రస్థాయిలో చూస్తే బడులలో బాగున్న గోడలకు మళ్ళీ ప్లాస్టింగ్ చేసి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తూ దండుకున్నారు. నాణ్యతను మరచి నిధులను దోచుకున్నారు. ఇందులో గత ప్రభుత్వ నాయకులు తప్పిదం ఉందనుకుంటే పొరపాటు ప్రభుత్వ అధికారులే కాంట్రాక్టర్లుగా మారి ఇష్టానుసారంగా ఉన్న గోడలకు మళ్ళీ పనులు చేసి ప్రజా ధనాన్ని నవ్వుల పాలు చేశారు. ఉన్న గోడలపై వేసిన ప్లాస్టింగ్ నిలబడక చివరికి ఊడి పోయింది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ కళాశాల విద్యార్థులు నానా అవస్థలు పడుతున్న సంఘటనలు బండిఆత్మకూరులో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళ్తే...

## ప్లాస్టింగ్ ఊడింది...

# పాతగోడ కనబడింది

- ఉన్న గోడలకు కనబడకుండా మళ్ళీ ప్లాస్టింగ్
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పైపైన మెరుగులు
- నాడు నేడు పనులలో నిర్లక్ష్యం
- అయితే ఏంటి ? అని వ్యంగ్యంగా సమాధానం చెప్పిన డిఈఈ

**బండి ఆత్మకూరు రూరల్ , మేజర్ న్యూస్ :** బండి ఆత్మకూరు ప్రభుత్వ కళాశాలలో నాడు నేడు పనుల కింద 30 లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయి. ప్రస్తుత కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో 17 లక్షల రూపాయల మేర నాడు నేడు పనులు జరిగాయి.వర్షాకాలంలో కళాశాల తరగతి గదిలో నీళ్లు కారుతున్నాయని స్లాబ్ తో పాటు గదులలో మరమ్మతులు చేపట్టారు. అప్పటి సర్వ శిక్ష అభియాన్ ఏఈ పనులను పూర్తిచేయడానికి తానే కాంట్రాక్టరు అవతారం ఎత్తి పనులు పూర్తిగా నిర్వహించినట్లు ఆరోపణలు వినబడుతున్నాయి. కళాశాల తరగతి గదిలో బాగున్న గోడకే పైపైన సిమెంట్ పూత పూసి నాడు నేడు నిధులను దుర్వినియోగపాలు చేసినట్లు ప్రజల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాగున్న గోడకే ప్లాస్టింగ్ చేయడంతో అది నిలబడక చివరికి అలా ఫోటోలో ఉన్నట్లు ఊడిపోయి కింద పడింది.కళాశాల ప్రిన్సిపాల్ వివరణ కోరగా చేసిన పనికి అప్పటి సర్వశిక్ష అభియాన్ ఏ ఈ అడిగిన విధంగా బిల్లులు చెల్లించినట్లు చెప్పడం విశేషం. ప్రభుత్వ కళాశాలలో నాడు నేడు పనుల నిర్లక్ష్యంపై సంబంధిత సర్వ శిక్ష అభియాన్ డిఈ కి వివరణ కోరగా అయితే ఏంటి? అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం విశేషం .నాడు నేడు పనుల నిధుల దుర్వినియోగంలో తలా చేయి వేశారని కళాశాల చుట్టుపక్కల అన్న ప్రజలు విమర్శలు సంధిస్తున్నారు. ప్రభుత్వ ధనం ఇంతలా దుర్వినియోగం చేస్తున్న సంబంధిత అధికారులపై జిల్లా ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రజలు చర్చించుకోవడం విశేషం.



# మహోన్నతం భారత రాజ్యాంగం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగం ప్రపంచలోనే అత్యుత్తుమమైనదని, ప్రజాస్వామ్య పరిరక్షణకు మూలస్తంభమని నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అన్నారు. మంంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నగర పాలక కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులరిపచారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా మనకు ఎన్నో హక్కులు కల్పించబడ్డాయన్నారు. అనంతరం అధికారులు, సిబ్బందితో రాజ్యాంగ పీఠికపై కమిషనర్ ప్రతిజ్ఞ చేయించారు. అదనపు కమిషనర్ ఆర్‌జివి.కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ఆరోగ్యాధికారి విశేశ్వరరెడ్డి, సిటీప్లానర్ ప్రదీప్‌రెడ్డి, ఆర్ఐ జునైద్, సిబ్బంది పాల్గొన్నారు.



అధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

# గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి : ఎమ్మెల్యే

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం శంకరాపురం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 15 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. అనంతరం గ్రామంలో వీరబ్రహ్మేంద్ర స్వామి ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా వృషబరాజముల బండ లాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఫజుల్ రహిమాన్,పీఆర్ ఇంజనీర్ మహేష్,నాయకులు కన్వీనర్ ఉన్నాం ఎల్లా నాగయ్య,తిరుమలేష్ చౌదరి,వెంకటేశ్వర రెడ్డి, గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ తులసి రాముడు,చంద్ర శేఖర్,మల్లికార్జున యాదవ్ ఎం సి.తిమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

